
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 288 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 2 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 288 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 2 September 2024 PAGES : 8 PRICE : 5/-

# ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం



- వాళ్లకు ఇదే పని...
- అలాంటి వాళ్లకు ఏం చేయాలో అదే చేస్తా: సీఎం చంద్రబాబు
- కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- ఏపీలో భారీ వర్షాలు, వరదలు
- నేడు కూడా సమీక్ష చేపట్టిన సీఎం చంద్రబాబు
- ఏపీలో ఓ భ్రష్టు పార్టీ ఉందంటూ విమర్శలు
- అమరావతి మునిగిపోయిందంటూ విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- అసాధారణ రీతిలో వర్షాలు కురవడం వల్లే ముంపు ప్రాంతాలు పెరిగాయి

**అమరావతి**

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలపై ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. అమరావతి మునిగిపోయిందని, ఇక్కడేం రాజధాని కడతారంటూ విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బుద్ధి, జ్ఞానం ఉన్న వాళ్లెవరూ ఈ విధంగా మాట్లాడరని అన్నారు. చేతనైతే ఏదైనా సహాయం చేయండి... అంతేకానీ ఇలా తప్పుడు ప్రచారం చేయొద్దని హితవు పలికారు. ఈ రాష్ట్రంలో ఒక భ్రష్టుపట్టిన పార్టీ ఒకటుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అది ఒక - మిగతా3లో



బాత్రూంలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయన్నది

## బ్లూ మీడియా సృష్టి

- గుడ్లవల్లేరు కాలేజీ ఘటనపై క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్
- గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో హిడెన్ కెమెరాలు అంటూ ఇటీవల కలకలం
- ఎలాంటి ఆధారాలు లభించలేదన్న నారా లోకేశ్
- ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ నాటకం అంటూ విమర్శలు

**అమరావతి**

ఇటీవల కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో అమ్మాయిల వాష్ రూంలో హిడెన్ కెమెరాలు ఉన్నాయంటూ తీవ్ర కలకలం రేగింది. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక పోలీసు బృందాన్ని పంపించి, హాస్టల్ లో అణువణువు తనిఖీలు చేపట్టి, అక్కడేమీ లేదని తేల్చింది. ఇదే అంశంపై ఇవాళ మంత్రి నారా లోకేశ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ బాత్రూంలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయన్నది బ్లూ మీడియా సృష్టి మాత్రమేనని - మిగతా3లో



## ప్రజలు మనవైపే ఉన్నారనే విశ్వాసం నాకు ఉంది

- పులివెందుల పర్యటనలో ఉన్న జగన్
- ఎవరూ అధైర్య పడొద్దని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చిన జగన్
- ఐదేళ్ల పాలనలో అన్నీ మంచి పనులు చేశామని వ్యాఖ్య

**పులివెందుల**

పులివెందుల పర్యటనలో ఉన్న వైసీపీ అధినేత జగన్ ఈరోజు పార్టీ శ్రేణులతో మమేకమయ్యారు. పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులను కలిశారు. అందరినీ పేరుపేరునా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎవరూ అధైర్య పడొద్దని, అందరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఐదేళ్ల పాలనలో మనం అన్నీ మంచి పనులు చేశామని... మనం చేసిన మంచి ప్రతి కుటుంబంలో ఉందని చెప్పారు. - మిగతా3లో

అపజయాలను విజయాలుగా మల్చుకున్న

# రియల్ లీడర్

- ఎన్నో ఓటములు ఎదురైనా.. విజయం కోసం ముందుకు సాగి.. ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న నాయకుల్లో పవన్ కళ్యాణ్ ఒకరు
- ప్రజాసేవకు అంకితమవ్వాలనే లక్ష్యంతో జనసేన పార్టీని స్థాపించారు.
- పవన్ కళ్యాణ్ అంటే ఆయనను నమ్ముకున్న అభిమానులకు గుండె ధైర్యం..
- ప్రశ్నించే గొంతుక.. అక్రమార్కుల గుండెల్లో దడ..
- సామాన్యుడి కోసం ఎంతవరకైనా తెగించే తత్వం.



**అమరావతి**

సెప్టెంబర్ 2 అంటే వెంటనే గుర్తొచ్చేది పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. జీవితంలో ఎన్నో కష్ట, నష్టాలను ఎదురొడ్డి.. ఆంధ్రప్రదేశ్ రాజకీ యాల్లో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి జనసేనాని. ఎన్నో ఓటములు ఎదురైనా.. విజయం కోసం ముందుకు సాగి.. ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న నాయకుల్లో పవన్ కళ్యాణ్ ఒకరు. ప్రజాసే వకు అంకితమవ్వాలనే లక్ష్యంతో జనసేన పార్టీని స్థాపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీతో కలిసి పోటీచేసిన జనసేన వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించింది. ఈ విజయం వెనుక పవన్ కళ్యాణ్ కఠోర శ్రమ దాగి ఉంది. సోమవారం పవన్ కళ్యాణ్ 55 సంవత్సరాలు పూర్తిచేసుకుని 56వ పడిలోకి అడుగుపెట్టబోతున్నారు. - మిగతా3లో



## తెలంగాణ-ఏపీ మధ్య నిలిచిన రాకపోకలు..

- అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద నిలిచిన వాహనాలు
- చిమిర్యాల వాగు ఉధృతి...
- ఏపీ-తెలంగాణ సరిహద్దులో నిలిచిన వాహనాల రాకపోకలు
- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు.. పొంగిపొర్లుతున్న వాగులు
- చిమిర్యాల, పాలేరు వాగుల ఉగ్రరూపం

## ఏపీలో 4 జిల్లాలకు రెడ్ అలర్ట్... 3 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

- ఏపీలో మరో 24 గంటల పాటు భారీ వర్షాలు
- గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలెర్ట్
- బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**అమరావతి**

కుండపోత వర్షాలతో ఏపీ అతలాకుతలం అయింది. మరో 24 గంటల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. బాపట్ల, కృష్ణా, - మిగతా3లో



## విజయవాడలో ఒక్క రోజే 29 సెం.మీ. వర్షపాతం

- 30 ఏళ్లలో కనీవినీ ఎరుగని వాన
- కాలనీలన్నీ జలమయం... పలుచోట్ల 4 అడుగుల మేర వరద
- నున్న ప్రాంతంలో ఇళ్లు, అండర్ పాస్ వద్ద 4 బస్సులు నీటమునిగిన వైనం
- శివారు కండ్రిగ వద్ద రహదారిపై భారీగా నిలిచిన వరద నీరు



# ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

నేరస్తుల పార్టీ, నేరాల పార్టీ అని అభివర్ణించారు. "వాళ్లకు ఇదే పని... ప్రజలను మభ్యపెట్టడం, మోసం చేయడం, తప్పుడు వార్తలు ప్రచారం చేయడం, ఆ ఫ్రాడ్ న్యూస్ ని దేశమంతా వ్యాప్తి చేయడం, ఏదో జరిగిపోయిందంటూ గగ్గోలు పెట్టడం. నేను చాలా స్పష్టంగా చెబుతున్నా... వాస్తవాలు రాస్తే నేనేమీ మాట్లాడను. తప్పుడు వార్తలు రాస్తే మాత్రం కఠినంగా వ్యవహరిస్తాను. తప్పుడు వార్తలు రాసినప్పుడు అందులోని అంశాలను నిరూపించాల్సిన బాధ్యత కూడా వాళ్లపై ఉంటుంది. ఆధారాలు చూపించకుండా ఏదంటే అది మాట్లాడుతుండడం సరికాదు. దానికి ఏం చేయాలో అదే చేస్తాను" అని హెచ్చరించారు.

**ముంపు ప్రాంతాలు పెరిగింది అందువల్లే**

అసాధారణ రీతిలో వర్షాలు కురవడం వల్లే ముంపు ప్రాంతాలు పెరిగాయని చంద్రబాబు తెలిపారు. విజయవాడ, గుంటూరులో 37 సెంటీమీటర్ల వర్షం కురవడం అసాధారణం అని పేర్కొన్నారు. వాయుగుండం తీరం దాటిన చోట కంటే ఇతర ప్రాంతాల్లో ఎక్కువ వర్షాలు కురిశాయని వివరించారు. కొన్ని చోట్ల 20 సెం.మీ కంటే అధిక వర్షపాతం నమోదైందని చెప్పారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయని చంద్రబాబు వెల్లడించారు. ఇవాళ ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఎక్కువ వర్షం పడుతోందని తెలిపారు. కాజ టోల్ గేట్, జగ్గయ్యపేటలో ముంపు ఎక్కువగా ఉందని అన్నారు.

వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం జలాశయాలన్నీ దాదాపుగా నిండిపోయాయని అన్నారు. వాగులు, చెరువులకు నీరు వెళ్లే దారిలో సత్వర క్లియరెన్స్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని చెప్పారు. పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తామని వెల్లడించారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సత్వర చర్యలు చేపట్టామని, అధికారులతో



ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని వివరించారు.

**కారు కొట్టుకుపోయి ముగ్గురు చనిపోవడం బాధ కలిగించింది**

వర్షాలు, వరదల కారణంగా 9 మంది ప్రాణాలు కోల్పోయారని, ఒకరు గల్లంతయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. విజయవాడలో కొండచరియలు విరిగిపడి పలువురు చనిపోవడం బాధాకరమని అన్నారు. వాగులో కారు కొట్టుకుపోయి ముగ్గురు చనిపోవడం విచారకరమని పేర్కొన్నారు.

**ప్రజలు కూడా పరిస్థితిని అర్థం చేసుకోవాలి**

భారీ వర్షాలు, వరదల కారణంగా ఏర్పడిన పరిస్థితులను ప్రజలు కూడా అర్థం చేసుకోవాలని చంద్రబాబు పేర్కొన్నారు. వరద బాధితుల కోసం 107 శిబిరాలు ఏర్పాటు చేశామని, 17 వేల మందిని తరలించామని వెల్లడించారు. వరద ముంపు ప్రాంతాలకు బోట్లు పంపించామని... ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎక్కడిక్కడ ఏర్పాట్లు చేశామని తెలిపారు. వరద ప్రాంతాల్లో ప్రజలకు బియ్యం, పంప్పు, నూనె, చక్కెర, కూరగాయలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మత్స్యకారుల కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.

**ప్రకాశం బ్యారేజికి భారీ వరద వస్తోంది**

పులిచింతల నుంచి ప్రవాహం ఎక్కువగా వస్తోందని, ప్రకాశం బ్యారేజికి 8.8 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. బుడమేరు వల్ల వీటీపీఎస్ లో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని చెప్పారు. ప్రకాశం బ్యారేజి కింద పలుచోట్ల గట్లు బలహీనంగా ఉన్నాయని, గట్లు బలహీనంగా ఉన్న చోట ఇసుక బస్తాలు వేస్తున్నామని వివరించారు.

**విజయవాడలో వరద ముంపు ప్రాంతాలను బోటులో వెళ్లి పరిశీలించిన సీఎం చంద్రబాబు**

కుండపోత వర్షాలతో విజయవాడ నగరం నీట మునిగింది. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు వరద ముంపు ప్రాంతాలను బోటులో వెళ్లి పరిశీలించారు. బుడమేరు పొంగి ముంపునకు గురైన సింగ్ నగర్ ప్రాంతానిక వెళ్లి బాధితులను పరామర్శించారు. ఎవరూ అధైర్య పడొద్దని, తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తనను చూసి చేతులూపుతున్న వరద బాధితులను ఉద్దేశించి... "మీరేమీ బాధపడొద్దు... అన్నీ నేను చూసుకుంటాను" అంటూ సంజ్ఞల ద్వారా స్పష్టం చేశారు. ఇక సింగ్ నగర్ లో గండి పూడ్చడంపై అధికారులతో మాట్లాడారు. ముందు, వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రాణ నష్టం జరగకుండా నివారించాలని సూచించారు. అనంతరం, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన చంద్రబాబు... మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.

వరద బాధితుల కష్టాలు తీర్చేంత వరకు విశ్రమించేది లేదని దిశానిర్దేశం చేశారు. పాలు, ఆహారం, నీళ్లు, కొవ్వొత్తులు, టార్చి లైట్లు తెప్పించి, బాధితులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. లక్ష మందికి సరిపోయే ఆహారం సిద్ధం చేయాలని, బాధితులకు సరఫరా చేయాలని స్పష్టం చేశారు. మొదట, అందుబాటులో ఉన్న ప్యాకేజ్డ్ ఫుడ్ వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు. విజయవాడలో ఉన్న అన్ని షాపుల నుంచి వాటర్ బాటిళ్లు తెప్పించాలని పేర్కొన్నారు. ఆహారం గురించి అక్షయ పాత్ర, ఇతర ఏజెన్సీలను సంప్రదించాలని, ఖర్చు గురించి ఆలోచన చేయొద్దని తేల్చి చెప్పారు.

బుడమేరకు ఊహించని స్థాయిలో వరద రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, ప్రతి ఒక్క బాధితుడికి సాయం అందిద్దాం అని అధికారులకు నిర్దేశించారు.

# అపజయాలను విజయాలుగా మల్చుకున్న రియల్ లీడర్

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు ఓ సినీస్టార్‌గా పవన్ జరుపుకున్న పుట్టినరోజులు ఒక ఎత్తైతే.. ఈ పుట్టినరోజు ఆయనకే కాదు.. పవన్ అభిమానులకు ఎంతో ప్రత్యేకం. ఓ సక్సెస్‌ఫుల్ రాజకీయనాయకుడిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న పవన్ కళ్యాణ్ 56వ పుట్టినరోజును గ్రాండ్‌గా జరుపుకునేందుకు ఆయన అభిమానులు రెడీ అయ్యారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తన సినీ, రాజకీయ జీవితంపై ప్రత్యేక కథనం..

**గుండె ధైర్యం..**

పవన్ కళ్యాణ్ అంటే ఆయనను నమ్ముకున్న అభిమానులకు గుండె ధైర్యం.. ప్రశ్నించే గొంతుక.. అక్రమార్కుల గుండెల్లో దడ.. సామాన్యుడి కోసం ఎంతవరకైనా తెగించే తత్వం. ఓటములకు కుంగిపోయి.. విజయాలకు పొంగిపోయే వ్యక్తిత్వం కాదు. సమాజం కోసం నిరంతర ఆలోచన.. తన ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన.. అధికారం ఉన్నా.. లేకపోయినా ఒకటే మనస్థత్వం. పేదవాడి బతుకు బాగుండాలనే ఆలోచన ఒక్కటే పవన్ మదిలో మెదులుతూ ఉంటుంది. సినిమాల్లో అయినా.. రాజకీయాల్లో అయినా పవన్ కళ్యాణ్‌ది ప్రత్యేక స్థానం. చిన్నతనం నుంచి ఎన్నో కష్ట, నష్టాలను చూశారు. తన ఎదుగుదలలో ఎన్నో అపజయాలు పలకరించాయి.. అయినా సరే నిరుత్సాహపడలేదు. పరాజయాలను అనుభవ పాఠాలుగా మల్చుకుని ముందుకు సాగారు.. ఈ ప్రయాణంలో ఎన్నో వెక్కిరింతలు.. మరెన్నో అవమానాలు.. వాటన్నింటిని ఎంతో సహనంగా భరించారు.. ప్రజల కోసం ఒకరోజు వస్తుందనే ఆశాభావంతో ముందుకు కదిలారు. 2024 సార్వత్రిక ఎన్నికల రూపంలో ఆ సమయం వచ్చింది. ఎవరూ ఊహించని విధంగా పవన్ కళ్యాణ్ పార్టీ జనసేన వంద శాతం స్ట్రైక్ రేటు సాధించింది. కొన్ని దశాబ్ధాలుగా పవన్ కళ్యాణ్‌ను హేళన చేసిన వ్యక్తులే శభాష్



అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.

**సామాన్యుడి కోసం..**

అధికారంలో ఉన్నామని అహంకారం లేదు. పదవి ఉందని పొగరు లేదు. ప్రజలు ఇచ్చిన అధికారంతో సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పమే పవన్ ముందు కనిపిస్తోంది. రెండు నెలల కాలంలోనే గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి.. ప్రజల మన్ననలు పొందుతున్న నిజమైన ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్.. ప్రజలే అతడి సైన్యం. ప్రజలకు ఇచ్చిన మాట కోసం నిలబడే వ్యక్తిత్వం. సమస్య ఉందన్న అంటే నీకు నేను తోడుగా ఉంటానంటూ.. సమస్య నుంచి విముక్తిడిని చేసే వరకు విశ్రమించని నాయకుడు పవన్ కళ్యాణ్.

**రాజకీయాల్లో..**

సినిమాల్లోనే కాదు.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ పవన్ కళ్యాణ్ అంటే ఓ బ్రాండ్.. ప్రజల నుంచి పైసా ఆశించని నాయకుడు. తన సంపాదనను ప్రజల కోసం పెట్టే ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్. ఐదేళ్ల క్రితం పోటీచేసిన రెండు స్థానాల్లో ఓడిపోయినా నిరాశపడలేదు. రాజకీయాలకు పనికిరావంటే వెనకడుగు వేయలేదు. ప్రజల కోసం ప్రశ్నించే గొంతుకనంటూ ముందడుగు వేశారు. ఐదేళ్లు తిరిగేసరికి.. తాను నమ్మిన ప్రజలే ఘన విజయాన్ని అందించారు. దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు పవన్ కళ్యాణ్. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేకంగా అభిమానించే వ్యక్తుల్లో పవన్ ఒకరు. ఆయన నీతి, నిజాయితీ, పట్టుదల, సంకల్ప బలం.. ఇవ్వన్నీ కలగలిపి పవన్ కళ్యాణ్‌ను సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ రియల్ హీరోను చేశాయి.

**ప్రతి పనిలో ప్రజాకోణం..**

పవన్ కళ్యాణ్ ఏ పని చేసినా ప్రజాకోణం ప్రతిబింబిస్తుంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఏం చేయాలో నిరంతరం ఆలోచించే ఆధునిక రాజకీయ నాయకుడు జనసేనాని. ప్రజల సమస్యలను పార్టీ అజెండాగా మార్చుకున్న నాయకుడు. ప్రభుత్వం అంటే అధికారాన్ని చలాయించడం కాదు.. ప్రజలకు జవాబుదారీలా ఉండే వ్యవస్థ అని చెప్పడంతో పాటు.. చేతల్లో చూపించిన వ్యక్తి పవన్ కళ్యాణ్. సమస్యలను ప్రస్తావించడం కాదు.. సమస్యకు పరిష్కారం చూపించేవరకు నిద్రపోని వ్యక్తి పవన్. ఉద్దానం సమస్య ఉందని చెప్పి ఊరుకోలేదు. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేసిన నిజమైన నాయకుడు పవన్. అంతర్జాతీయ స్థాయి వైద్యబృందాన్ని ఈ ప్రాంతానికి తీసుకొచ్చి, ఇక్కడి సమస్యలపై అధ్యయనం చేయించి.. ప్రభుత్వాన్ని కదిలించిన నాయకుడు పవన్ కళ్యాణ్. రాజకీయ కక్షతో ఇప్పటం ప్రజల ఇళ్లను జగన్ ప్రభుత్వం కూలిస్తే వారికి అండగా ఉంటానంటూ.. కుటుంబానికి లక్ష రూపాయిల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న పొలిటీషియన్ పవన్ కళ్యాణ్. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు తన సొంత డబ్బులతో ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయిల ఆర్థిక సాయం అందించిన నేత జనసేనాని. అందుకే పవన్ ఏమి చేసినా వెరీ స్పెషల్. నేటి రాజకీయ నాయకులకు

# బాత్రూంలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయన్నది బ్లూ మీడియా సృష్టి

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. అక్కడ హిడెన్ కెమెరాలు ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదని స్పష్టం చేశారు. సినీ నటిపై వైసీపీ నేతల వేధింపుల కేసు, మద్యం స్కాం, భూ అక్రమాలు బయటపడడం వంటి అంశాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే హిడెన్ కెమెరాల నాటకానికి తెరలేపారని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు.

జగన్ మాదిరిగా తాను తల్లిని, చెల్లిని రోడ్డు మీదకి గెంటేసే రకం కాదని... విద్యార్థినులను తోబుట్టువులుగా భావిస్తానని, వారిని కంటికి రెప్పలా కాపాడతానని స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. ఈ ఘటనను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. మరోవైపు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటనలో అసలు ఏం జరిగింది?. విద్యార్థినులు ఎందుకు అంతలా ఆందోళన చెందారు?. హిడెన్ కెమెరా ద్వారా పెద్ద ఎత్తున వీడియోలు లీక్ అయ్యాయనే ప్రచారం ఎలా మొదలైంది?. ఇందులో ఎంతవరకు నిజం ఉంది?.. ఇలా అన్ని అన్ని అంశాలపై పోలీసు అధికారులు సమగ్రంగా విచారణ జరుపుతున్నారు.

అయితే విపక్ష వైఎస్సార్‌సీపీ మాత్రం ఏదో జరిగిపోయింది అన్నట్టుగా సీన్ క్రియేట్ చేసేందుకు కుయుక్తులు పన్నుతోంది. సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు కుట్రపూరిత దుష్ప్రచారాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇవాళ (ఆదివారం) మంగళగిరిలో వరద ప్రభావిత ప్రాంతాల సందర్శనకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్‌ను గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ ఘటనపై



మీడియా ప్రశ్నించగా ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఘటనలో హిడెన్ కెమెరా ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదని మంత్రి సమాధానం ఇచ్చారు.

**మంత్రి లోకేశ్ ఏమన్నారంటే?**

హిడెన్ కెమెరా అని చెప్పారు కదా అని జాతీయ మీడియాను అడిగితే.. ఎవరో ఇచ్చారంటూ వారు సమాధానం ఇచ్చారని, అంటే వైసీపీ వాళ్లే ఇచ్చారని మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "దొరికిపోయింది. ఏదో అయిపోయింది. ఏదో అయిపోందని ప్రచారం. వీడియో ఎక్కడ ఉందంటే ఎవరికీ తెలియదు. కెమెరా ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదు. 300 వీడియోలు బయటకు వచ్చాయని ప్రచారం చేస్తున్నారు. ఒక్క వీడియో అయినా ఎవరి చేతుల్లోనైనా ఉందా అంటే లేదు. పిల్లల అందరి ఫోన్లు జప్తు చేసి పరిశీలించినా ఒక్క వీడియో దొరకలేదు. లేని వీడియోకు నేనెలా సమాధానం చెబుతాను" అని మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు. ఇష్యూ జరిగింది కరెక్టేనని, నలుగురి మధ్యలో ఇష్యూ ఉందని, నలుగురి మధ్య లవ్‌స్టోరీలో ఏ చర్యలు తీసుకోవాలో అధికారికంగా ఆ చర్యలు తీసుకుంటామని మంత్రి వివరణ ఇచ్చారు. కానీ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటనలో కెమెరా లేదని, వీడియోలు అంటూ ఏదో జరిగిపోయినట్టు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎస్‌ఐ శిరీషపై సస్పెన్షన్ వేటు..**

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటనలో ఇవాళ ఉదయం మరో ఆసక్తికరమైన ఘటన జరిగింది. విద్యార్థినుల పట్ల ఆగ్రహంతో, ఊగిపోతూ మాట్లాడిన ఎస్‌ఐ శిరీష తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నితమైన ఈ వ్యవహారంలో శనివారం రాత్రి బందోబస్తు కోసం వెళ్లిన ఎస్‌ఐ.. విద్యార్థులతో ఇష్టానుసారం మాట్లాడిన విషయం సీఎం దృష్టికి వచ్చింది. దీంతో శిరీషను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేసింది. విద్యార్థినుల ఆవేదన బాధను అర్థం చేసుకుని భరోసా ఇచ్చేలా వ్యవహరించకుండా.. వారితోనే దురుసుగా ప్రవర్తించడం ఏంటి?" అంటూ చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల బాధను అర్థం చేసుకుని భరోసా ఇచ్చేలా వ్యవహరించాలని శిరీషకు సీఎం క్లాస్ తీసుకున్నారు. దీంతో బందోబస్తు విధుల్లో ఉన్న ఎస్‌ఐ శిరీషను అధికారులు తిప్పి పంపారు. కాగా ఈ ఘటనపై విచారణ అధికారిగా సీఐ రమణమ్మను ఎస్పీ నియమించిన విషయం తెలిసిందే.

## ఏపీలో 4 జిల్లాలకు రెడ్ అలర్ట్... 3 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

-మొదటిపేజీ తరువాయి

ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు, విజయవాడలోని సింగ్ నగర్ లో పరిస్థితి దారుణంగా ఉంది. వరద దాటే ప్రయత్నం చేసిన ఓ మహిళ... నీటిని దాటుతూ గుండెపోటుతో మృతి చెందింది. మృతదేహాన్ని తరలించలేక స్థానికులు కారుపై పెట్టారు. ఈ విషాదకర ఘటన గంగానమ్మ గుడి ఎదురుగా మసీదు రోడ్డులో చోటుచేసుకుంది. మొత్తం జలమయం కావడంతో సింగ్ నగర్ లో జనజీవనం స్తంభించింది.

## ప్రజలు మనవైపే ఉన్నారనే విశ్వాసం నాకు ఉంది

-మొదటిపేజీ తరువాయి

ప్రజలు మనవైపే ఉన్నారనే విశ్వాసం తనకు ఉందని అన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ, ప్రజల సంక్షేమం కోసం పోరాటం చేద్దామని చెప్పారు. కార్యకర్తలకు అండగా నేతలు నిలబడాలని పిలుపునిచ్చారు.



## విజయవాడలో ఒక్కరోజే 29 సెం.మీ. వర్షపాతం...

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో కనీవినీ ఎరుగని వర్షం పడింది. ఒక్కరోజులో ఏకంగా 29 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఈ స్థాయిలో వర్షం కురవడం గడిచిన 30 ఏళ్లలో ఎన్నడూ లేదని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రెండు రోజుల పాటు కుండపోత వాన కురవడంతో సిటీలోని పలు కాలనీలు జలమయంగా మారాయి. మరికొన్ని చోట్ల ఏకంగా వీధుల్లో నాలుగు అడుగుల మేర వరద నీరు చేరింది. శివార్లలోని కండ్రిగ వద్ద రహదారిపై భారీగా నీరు నిలవడంతో విజయవాడ-నూజివీడు మధ్య రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నున్న ప్రాంతంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది ఇళ్లు నీటమునిగాయి. రైల్వేట్రాక్ అండర్ పాస్ వద్ద 4 బస్సులు నీట మునగగా క్రేన్ల సాయంతో అధికారులు వాటిని బయటకు తీశారు.

## సహాయక చర్యల్లో వేగం పెంచాలి.. మంత్రి నిమ్మల కీలక ఆదేశాలు



**అమరావతి:** ఏపీలో భారీ వర్షాలు పడుతున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అలర్ట్ అయి సహాయక చర్యలు ముమ్మరం చేసింది. విజయవాడలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సంబంధింత అధికారులతో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యల్లో మరింత వేగం పెంచాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్?తో కలసి నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజు పరిశీలించారు. కొండపల్లి దగ్గర బుడమేరుకి గండ్లు పడిన ప్రాంతాలను , చీకట్లో సైతం పరిశీలించి, గండ్లు పడిన ప్రాంతాలకు చేరుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాత్రి జనరేటర్లు ఏర్పాటు చేసుకుని యుద్ధ ప్రాతిపదికన అప్రోచ్ రహదారులు నిర్మించుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు. నష్ట నివారణను అంచనా వేసి, ఎంత వ్యయం అయినా వెనుకడుగు వేయకుండా అక్కడికక్కడే ఏజెన్సీ?కి పనులు అప్పగించారు. విజయవాడకు వరద ముంపును దృష్టిలో ఉంచుకుని రాత్రి పూట గండ్లు పడిన ప్రాంతంలోనే ఉండి స్వయంగా పనులు పర్యవేక్షిస్తాననిమంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కష్టమైనా అధికారులు, ఏజన్సీ ఇక్కడే ఉండి గండ్లు పూడ్చే పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు.

## తెలంగాణ-ఏపీ మధ్య నిలిచిన రాకపోకలు..

తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో వాగులు వంకలు పొంగుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. చిమిర్యాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఏపీ-తెలంగాణ సరిహద్దులో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తెలుగు రాష్ట్రాల సరిహద్దు రామాపురం వద్ద చిమిర్యాల వాగు ఉగ్రరూపం దాల్చింది. కోదాడ దిగువన చిమిర్యాల వాగు, పాలేరు భీకరంగా ప్రవహిస్తున్నాయి.



కోదాడ నుంచి దిగువకు భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. నల్లబండగూడెం వద్ద జాతీయ రహదారిపైకి వరద నీరు చేరింది. దాంతో చిమిర్యాల వద్ద జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణ – ఏపీ మధ్య నిలిచిన వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ – ఏపీ సరిహద్దు రామాపురం వద్ద చిమిర్యాల వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. కోదాడ నుంచి వరదనీరు దిగువకు ప్రవహిస్తుంది. నల్లబండగూడెం వద్ద జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఇక ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామం వద్ద జాతీయ రహదారిపై మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. హైవేపై మోకాళ్ల లోతు వరద ఉండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. విజయవాడ– హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు రాకుండా పోలీస్ రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ వైపు చిలకల్లు టోల్ ప్లాజా వద్ద, విజయవాడ వైపు కీసర టోల్ ప్లాజా వద్ద వాహనాలను నిలిపివేశారు. దీంతో హైవే పూర్తిగా స్తంభించిపోయింది. వరద ఉధృతి తగ్గే వరకు వాహనాలను హైవేపైకి అనుమతించబోమని నందిగామ ఆర్డీవో తెలిపారు. ఇక నల్లబండగూడెం వద్ద పాలేరు వాగులో ఆర్టీసీ బస్సు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. బస్సులోని 30 మంది ప్రయాణికులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. రహదారులపైకి నీరు చేరుకోవడంతో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు. నల్లబండగూడెం వద్ద పాలేరు వాగులో ఆర్టీసీ బస్సు చిక్కుకుపోయింది. బస్సులో ఉన్న 30 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటికి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక
ప్రకాశం



# మొదలైన రేషన్ దందా

- పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం
- కార్డుదారులకు రేషన్‌కు బదులు కేజికి రూ.10లు నగదు ఇస్తున్న వైనం
- సగం క్వింటాలకే డిడీ, మిగతా క్వింటాళ్ళను మాయం చేస్తున్న రేషన్ డీలర్లు
- లబ్ధిదారుల నుండే బియ్యం కొనుగోలు దళారులతో కలిసి అక్రమ వ్యాపారం
- పట్టించుకోని రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు






(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 1)

మండలంలో పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం పై వ్యాపారాలు చేస్తున్న మాఫియా కోట్లకు కోట్లు గడిస్తూ ఈ రేషన్ బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే కొందరు అధికార పార్టీ నాయకులు రేషన్ డీలర్లతో కుమ్మక్కై పేదలకు ఇవ్వాల్సిన బియ్యం ఎగుమతి చేస్తూ వారి జేబులు నింపుకుంటున్నారు. రేషన్ షాపులోని డీలర్ సగం క్వింటాలకి మాత్రమే డిడి కట్టి కొంతమందికి మాత్రమే రేషన్ బియ్యం ఇచ్చి పైపై షో చేస్తూ బియ్యం ఎత్తి వేస్తూ ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ప్రజాపంపిణి ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. రేషన్ డీలర్లు, దళారులతో చేతులు కలిసి సొమ్ము చేసుకుంటున్నారు. దళారులు రాత్రి వేళల్లో సరిహద్దులు దాటించి లక్షలు సంపాదిస్తున్నారు.. పుల్లలచెరువు మండలంలోని రేషన్ డీలర్లు ఒక గ్రూప్‌గా ఏర్పడి తమ వ్యాపారాన్ని దర్జాగా సాగిస్తున్నారు. రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుంచి నేరుగా కిలో రూ.10ల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన బియ్యంను అనుకూలమైన సమయంలో బియ్యం దందా చేసే వ్యక్తికి కిలో రూ. 15 చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, పౌర సరఫరా శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారి ఉన్నా కూడా చేసేది ఏమిలేకా అధికార పార్టీ నాయకులకు భయపడి మౌనంగా ఉండిపోతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప తనిఖీ చేసే పరిస్థితి లేదు. అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారించడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డీలర్లు ప్రతి నెల సంబంధిత అధికారులకు మామూళ్ల ముడుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.

**ప్రజా పంపిణీ వ్యవస్థ పై పర్యవేక్షణ కరువు**

ప్రజా పంపిణీ వ్యవస్థ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డీలర్ల అక్రమ దందాకు అడ్డు లేకుండా పోతుంది. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు తీసుకుంటున్న క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. రేషన్ డీలర్లు కొనుగోలు చేసిన బియ్యం క్వింటాళ్ల కొద్దీ దళారులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు కానీ పౌరసరఫరా శాఖ అధికారులు కానీ ఏనాడు రేషన్ షాపులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. రేషన్ డీలర్లు బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూసేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ యంత్రాలు తీసుకువచ్చింది. అయినా కూడా వారి దందా మాత్రం ఆగడం లేదు. వేలిముద్రలు వేసి బియ్యం తీసుకోవాల్సిన కానీ డీలర్ బియ్యం లేవు అయిపోయినవని చెప్పడంతో చేసేది ఏమిలేక డీలర్ల వద్ద డబ్బులు తీసుకోవడం తప్పడంలేదు. ఈ విషయం తెలిసిన కానీ పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం షాపులను తనిఖీ చేయడం లేదు. రాత్రి వేళల్లో డీలర్లు షాపుల నుండి దళారులకు విక్రయిస్తున్నారు.. బియ్యం దందా చేసే వాళ్లు ఎక్కడెక్కడ ఉంటారో అధికారులకు తెలిసినప్పటికీ పెద్దగా పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్ బియ్యం దందాలో దళారులు, డీలర్లు లాభాలు గడిస్తున్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడం కారణంగానే రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని బలంగా విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లక్షల్లో జరుగుతున్న ఈ అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

జిల్లాలో తుఫాన్, వరద, ప్రకృతి వైపరీత్యాల వలన డయేరియా,డెంగీ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. కాచి చల్లార్చిన నీరు లేదా క్లోరిన్ కలిపిన నీటిని మాత్రమే తాగటానికి ఉపయోగించాలి. భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బును ఉపయోగించి చేతులు శుభ్రం చేసుకోవాలి. ఈగల వాలిన ఆహార పదార్థాలు, చెడిపోయిన ఆహార పదార్థాలు గాని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, పానీయలు గానీ, పాడైన, చెడిపోయిన కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం తినరాదన్నారు. మలవిసర్జనకు తప్పనిసరిగా (తరువాయి 4లో...)

## నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ శాఖ

### నేలమట్టమయ్యేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 1)

వెంకటేశ్వర సినిమాహాలు వెనుక ఉన్న నందిపాటి పుల్లయ్య ఇంటి దగ్గర విద్యుత్ 11కేవీ విద్యుత్ స్తంభం అడుగుభాగం వేసిన కంకర దిమ్మె పూర్తిగా పగిలి పోయింది. ఈ స్తంభానికి ఎదురుగా మరో విద్యుత్ స్తంభం పూర్తిగా ఇంటిపైకి వాలిపోయి ఉంది. ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం (తరువాయి 4లో...)

## తుఫాన్ వలన ప్రజలకి ఇబ్బందులు కలుగకుండా చూడండి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 1)

తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పురపాలక సంఘాల్లో, గ్రామాల్లో పారిశుద్ధ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని, తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రెవెన్యూ, పంచాయతీరాజ్, పురపాలక, విద్యుత్తు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ తదితర శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పారిశుద్ధ్య ఏర్పాట్లు, వైద్య ఆరోగ్య చర్యలు తదితర ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలు గ్రామాల్లో పారిశుద్ధ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా ఎక్కడ త్రాగునీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీటి సరఫరా లో అంతరాయం లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, పురపాలక సంఘాల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అవసరమైన మేరకు మెడికల్ క్యాంపులు నిర్వహించడంతో పాటు ఫీవర్ సర్వే చేపట్టాలని, అలాగే అవసరమైన మందులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా తీసుకోవాలని జిల్లా కలెక్టరు, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సైడ్ డ్రెయిన్స్, మురికి కాలువలలో పూడికతీత పనులు యుద్ధ పాతిపదికన చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా వాగులు పొంగి రోడ్ల పై ప్రవహిస్తుంటే అక్కడ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. రానున్న రెండు రోజుల్లో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుద్ధ్య ఏర్పాట్లు తో పాటు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా



- నీటి కుంటలో పడి ముగ్గురు విద్యార్థులు మృతి
- పెద్దారవీడు మండలం ఎస్ కొత్తపల్లిలో విషాదఛాయలు
- కన్నీటి సముద్రంలో కొత్తపల్లి వాసులు
- కుటుంబాలను పరామర్శించిన వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 1)

ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు నీటి కుంటలో పడి మృతి చెందిన సంఘటన పెద్దారవీడు మండలం లోని యస్ కొత్తపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం సంఘటన చేసుకుని. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆరవేటి శ్రీనివాసులు రమాదేవి కుమారుడు ఆరవీటి కొండలు(10) విశ్వరూప ఆచారి భువనేశ్వరి కుమారుడు శివ (11) భానుమూర్తి సువర్ణ కుమారుడు (8) మీరు ఆదివారం సరదాగా గురు చిన్నారులు కలిసి పొలం గట్లలో ఉన్నటువంటి సరదాగా వెళ్లారు అక్కడ (తరువాయి 4లో...)

# ప్రాణం తీసిన ఈత సరదా












నీటి కుంట ఉండటంతో ముగ్గురు చిన్నారులు కలిసి ఈతకు వెళ్లినట్లు స్థానికులు చెప్తున్నారు దీంతో ఆ నీటి కుంటలో ఈత కొట్టాలని దిగినప్పటికీ ముగ్గురు చిన్నారులు ఈతరకపోవడంతో నీటి కుంటలో పడి ముగ్గురు మృతిచెందినారు. ఈ ప్రాంతంలో ఓ రైతు పొలంలో గడ్డి కోస్తున్న నేపథ్యంలో చిన్నారుల కేకలు వినిపించడంతో నీటి కుంట వద్దకు వెళ్లాడు నీటి కుంటలో ముగ్గురు చిన్నారులు కొట్టుమిట్టాడుతున్నప్పటికీ చిన్నారులను కాపాడాలనే సాహసం ఆ రైతు చేసినప్పటికీ అప్పటికే చిన్నారులు మృతి చెందారు ఈ నేపథంలోనే వారిని మార్కాపురం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఇంటికి వచ్చారు. పెద్దారవీడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరవీటి శ్రీనివాసులు రమాదేవి కుమారుడు ఏడుకొండలు ఎస్ కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 4వ తరగతి విద్యనభ్యసిస్తున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. వీరి తల్లిదండ్రులు కూరగాయల వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగిస్తూ ఉండేవారు. ఆరవేటి శ్రీనివాసులకు ఇద్దరి కుమారులు ఉండగా చివరి కుమారుడు ఈతకు వెళ్లి మృతి చెందినట్లు తల్లిదండ్రులు స్థానికులు తెలిపారు. విషాదఛాయలు కుటుంబం సభ్యులు బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య ఆచారి కి నలుగురు కుమారులు సంతానం కలిగి ఉన్నారు. వీరిలో విశ్వరూప చారి భువనేశ్వరి కి ముగ్గురు సంతానం కలిగి ఉన్నారు వీరిలో ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. శివ ఆచారి కొత్తపల్లి గ్రామంలో 6వ తరగతి విద్యాని అభ్యసిస్తున్నప్పటికీ. ఆదివారం సెలవు నేపథ్యంలో సరదాగా ఈతకు వెళ్లారు. పొలాలలో ఉన్నటువంటి నీటి కుంటలో ఈతకు వెళ్లి గుంతలో పడి అక్కడికక్కడ మృతి చెందారు. వీరి తల్లిదండ్రులు కార్పెంటర్ పని చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వీరి తల్లిదండ్రులు బంధువులు గ్రామం ప్రజలు విషాదఛాయలు అలుముకుంటున్నాయి. తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. ఇదే కుటుంబంలో భానుమూర్తి ఆచారి సువర్ణకు ముగ్గురు సంతానం కలిగి ఉన్నారు. వీరిలో మను ఆచారి రెండో సంతానం కలిగినవాడు. ఆదివారం సెలవు రావడంతో కొత్తపల్లి గ్రామ చివరలో ఉన్నటువంటి పొలాలగట్లలో నీటి కుంటలో పడి మను మృతి చెందాడు. మార్కాపురంలోని శ్రీ చైతన్య స్కూల్లో ఐదో తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. దీంతో ఆదివారం సెలవు రావడంతో ఈతకు సరదాగా వెళ్లారు నీటి కుంటలో పడి ప్రాణాలు విడిచారు. తల్లిదండ్రులు బంధువులు కన్నీరు మున్నిరయ్యారు. వీరి తల్లిదండ్రులు కార్పెంటర్ పనిచేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. సంఘటన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు చనిపోయిన సంఘటన ఆదివారం జరగడంతో. ముందస్తుగా సమాచారం తెలియడంతో మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ వెంకటసుబ్బయ్య మార్కాపురం డిఎల్పిఓ భాగ్యవతి. డిప్యూటీ తాసిల్దార్ రాజేష్. ఎంపీడీవో రాజకుమార్. వీఆర్వో పంచాయతీ కార్యదర్శి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన అనంతరం సంఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**కొత్తపల్లిలో విద్యార్థుల మృతి బాధాకరం, దురదృష్టకరం**
**వైపాలం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందిన కొత్తపల్లి శివ, ఆరవీటి ఏడుకొండలు, కొత్తపల్లి మనుల మృతదేహాలకు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఎరిక్షన్ బాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నీటి కుంట వద్దకు వెళ్లి ప్రమాద ఘటనను అడిగి తెలుసుకున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారులు ఇలా మృతి చెందడం దురదృష్టకరమని ఎరిక్షన్ బాబు అన్నారు. ప్రమాద ఘటనను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఎరిక్షన్ బాబుతో పాటు సబ్ కలెక్టర్, సిఐ, ఎస్ఐ, ఇతర అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

వ్యక్తిగత మరుగుదొడ్లు లేదా సామాజిక మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెడిపోయిన ఆహార పదార్థాలు గానీ చెత్త చెదారాన్ని పార వేయరాదని తెలిపారు. అప్పుడే వండిన ఆహార పదార్థాల్ని, తాజా ఆహారాన్ని మాత్రమే వినియోగించాలని సూచించారు. వండిన ఆహార పదార్థాలపైన, మంచినీటి గిన్నెలపైన మూతలు తప్పనిసరిగా ఉపయోగించవలసిందిగా కోరారు. ఇంటి లోపల ఇంటి బయట పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా అనారోగ్యాన్ని గురైనట్లయితే సమీపంలోని వైద్య ఆరోగ్య సిబ్బందిని, ప్రాథమిక లేదా పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వెంటనే వైద్య సహాయాన్ని పొందవలసిందిగా సూచించారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా అందుబాటులో ఉన్న వైద్య ఆరోగ్య సేవలను వినియోగించుకోవలసిందిగా కోరారు. 1 లేక 4 సార్లు నీళ్లతో కూడిన విరేచనాలు అయితే, ఆలస్యం చేయకుండా వెంటనే సమీపములోని ప్రాథమిక లేక పట్టణ ఆరోగ్య కేంద్రములోని వైద్యున్ని సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ఒకవేళ వాంతులు, నీళ్ళ విరేచనాలు అవుతున్నట్లయితే వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలన్నారు. ఇంటిలో గంజి, పలుచని మజ్జిగ, పప్పునీరు, టెంకాయ నీళ్ళు మొదలగునవి తాగించాలన్నారు. మరిన్ని వివరాలకు మీ సమీపంలోని ఆశా కార్యకర్తను గానీ, ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని సంప్రదించాలన్నారు. అత్యవసరమైన ఎడల 108 అంబులెన్స్ సర్వీసుకు ఫోన్ చేసి సత్వర చికిత్సను పొందవలసినదిగా ఒక ప్రకటనలో తెలిపారు.

## నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ శాఖ



జరగకముందే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అలాగే అర్బన్ కాలనీలో మరో విద్యుత్ స్తంభం నేలమట్టం కావడానికి సిద్ధంగా ఉంది. అర్బన్ కాలనీ లోని ఇంటి నెంబర్ 27/1/7 దగ్గర ఉన్న విద్యుత్ స్తంభం పూర్తిగా సిమెంట్ రోడ్డు పైకి వాలిపోయింది. ఈ మూడు విద్యుత్ స్తంభాలు పడిపోతే భారీగా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని, వెంటనే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## నూతన మద్యం పాలసీ విధానాన్ని రద్దు చేసి కార్మికులను ఆదుకోవాలి




**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, సెప్టెంబర్ 1)**

నూతన మద్యం పాలసీ విధానాన్ని రద్దుచేసి సూపర్వైజర్లలను, సేల్స్‌మెన్‌లను ఆదుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ను, ఎక్సైజ్ మినిస్టర్ కొల్లు రవీంద్ర మమ్మల్ని ఆదుకోవాలని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నందు ఆదివారం సూపర్వైజర్స్, సేల్స్‌మేన్‌లు ధర్నా నిర్వహించారు. సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలోని సుమారు 200 మంది కార్మికులు రోడ్డున పడకుండా ఆదుకోవాలని సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. కొత్తగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం మా మీద దయవుంచి మమ్ములను ఆదుకోవాలని నిరసన ర్యాలీ నిర్వహించారు. నూతన మద్యం పాలసీ విధానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 3500 షాపులకు గాను 15 వేల మంది కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 55వ పుట్టినరోజు వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, సెప్టెంబర్ 1)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ 55వ పుట్టినరోజు వేడుకలు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. సూళ్లూరుపేట ఆర్ అండ్ బి బంగ్లా నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆవుల రమణ జద్చర్ల మండలం ఇంచార్జ్, మా భాష రాయలసీమ జోనల్ కమిటీ మెంబర్, హరిబాబు జనసేన నాయకులు, రాము జనసేన మండల కార్యదర్శి, ఆవుల దాసు, శ్రీహరికోట జగదీష్, బూదూరు నాగరాజు ప్రధాన కార్యదర్శి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలు, కాలేజీలకు సెలవు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)**

జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు, రెసిడెన్షియల్ స్కూల్స్ కు, కళాశాలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## బుచ్చనపాలెంలో ఉచిత మెడికల్ క్యాంపు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 1)**
మండలంలోని బుచ్చనపాలెం గ్రామంలో జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు, శానిటేషన్ పనులు ఇంటింటి జ్వరాలు, లార్వా సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ కాశిరెడ్డి, టీడీపి నాయకులు మల్లెల సూరయ్య, గురజాల నవీన్, సుప్రజ, ఏఎన్ఎంలు విజయ, రాణి, ఆశాలు, సుజాత, నాగమణి, సుజాత, తదితరులు ఉన్నారు.

## భారీగా మద్యం పట్టివేత



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, సెప్టెంబర్ 1)**
మండలంలోని జే.సి.అగ్రహారం వద్ద ఆదివారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని ఎస్ఐ రవీంద్రారెడ్డి అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వద్ద నుంచి 210 క్వార్టర్ల మద్యం బాటిల్లను, 12 బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రవీంద్రారెడ్డి తెలిపారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, సెప్టెంబర్ 1)**
మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పేకాట రాయుళ్ళ పై ఎస్ఐ రవీంద్రారెడ్డి ఆదివారం ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.4,310 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో చదవడం నాకిష్టం కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 1)**
మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ఆదివారం రోజున చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలైన పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులకు మంచి భావనలు నాలెడ్జ్ పెరుగుతుందని తల్లిదండ్రులు పిల్లలను గ్రంథాలయంకు పంపడం వలన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ పాలకులైన డి. కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడు మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉలవపాడు శాఖ గ్రంథాలయానికి అనుబంధం అయినటువంటి చాకిచెర్ల డిపాజిట్ సెంటర్లో చదవడం మాకిష్టం కార్యక్రమం జరిగింది అని తెలిపారు.

# ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేయడం సరికాదు

### మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టంబెర్ 1 )
సత్యవేడు కూటమి ఎమ్మెల్యే ఆదిమూలంపై అసంతృప్తి ఆరోపణలు చేసే వారు వ్యవహారాసైలి మార్చుకోవాలి లేకుంటే తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుండి క్రమశిక్షణ చర్యలు తప్పవు అని వరదయ్యపాలెం మండల టీడీపీ అధ్యక్షులు పి యుగంధర్ రెడ్డి హెచ్చరించారు. నాడు ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ప్రకటించిన తరువాత కూడా అసమతి పేరుతో పార్టీ అభ్యర్థిపై బురద చల్లే కార్యక్రమాలు చేపట్టిన సత్యవేడు నియోజకవర్గం ప్రజలు కూటమి ప్రభుత్వం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గెలిపించారు. అందుకు గ్రామస్థాయిలో కూటమి నాయకుల కష్టం యంతగానో వుంది అందులో సందేహం లేదు ఎన్నికల ముందు పార్టీలోని పలువురు స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వార్థం కొరకు గ్రామస్థాయిల,మండల స్థాయి,నియోజకవర్గం స్థాయిలలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలను దికరించి పార్టీ పై లేని పోనీ ప్రచారాలు చేసే చర్యలు తీసుకోవాలని సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయం ముఖ్యం కనుక అన్నిటిని సహించం,ఇకపై భవిష్యత్తులో అలా జరగకుండా ముఖ్యం మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అడుగు వేస్తున్న తరుణంలో నియోజకవర్గం లో పార్టీ పై బురద చల్లే ప్రయతం చేస్తే తాము చూస్తూ ఊరుకోము అంటూ తమ అభిప్రాయాన్ని తెలిపారు. అధికారంలో ఉన్నపుడు చిన్న చిన్న మనస్పర్థలు వస్తుంటాయి అంత మాత్రాన మీడియా ముందుకు వచ్చి ఎమ్మెల్యే పై దూషించడం సరికాదు అన్నారు. పార్టీని నముకున్న వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది గ్రామ స్థాయిలో ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా ఎమ్మెల్యేకి తెలిసిన వెంటనే స్వంధించి తగిన పరిష్కారం కొరకు అరా తీస్తున్న విషయం అందరికి తెలిసిందే అందులో కూటమి ప్రభుత్వం తరువాతే మరే ప్రభుత్వం అయినా రాష్ట్రలో కనీసం 100 రోజుల పాలనకూడా చూడకుండానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పై ఇలా అభాండాలు వేయడం దేనికి సాంకేతమో ఏది అబద్ధమో,ఏది నిజమో ప్రజలకి అంత తెలుసు అంటూ సెలవిచ్చారు.

# ఉపాధి హామీ పనుల రికార్డులపై అవినీతి ఆరోపణలలో కలత్తూరులో విచారణ

**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టెంబర్ 1)**
తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం,కళత్తూరు గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉపాధి హామీ పథకంపై వచ్చిన వినతిపత్రాలపై విచారణ చేపట్టారు. శ్రీకాళహస్తీ ఏపీడిఓ ప్రేమ్ కుమార్, ఏపీఓ గణేష్, జెఈ స్వామీదాస్, టెక్నికల్ అసిస్టెంట్ శ్యాం రెడ్డి, తిరుపతి తదితర అధికారులు విచారణకు హాజరయ్యారు. ఉపాధి హామీ పనుల్లో పనిచేసే వారు సుమారు 30 మంది ఈ విచారణ సమయంలో హాజరయ్యారు. అర్జీదారు పెరిమిడి నాగరాజు అధికారులకు కొన్ని పేర్లు ఇచ్చి,వీరు పనులకు హాజరవుతున్నారా! లేదా! అని విచారించమని కోరారు. అధికారులు ఉపాధి కూలీలను అడగగా ఈ పేర్లు కలిగిన వారు తమతో పని చేయలేదని అధికారులకు తెల్పినట్టు అర్జీదారు నాగరాజు తెలిపారు. పరిశ్రమలలో పనిచేసే వారు పేర్లు ఉపాధి హామీ పనుల్లో ఉన్నట్టు తెలిపారు. పంచాయతీలో (సోషల్ ఆడిట్)బహిరంగ సామాజిక తనిఖీ టాం టాం వేసి జరిపిన దాఖాలాలు లేవని అధికారులకు నాగరాజు తెలిపారు. దీనిపై అధికారులు సోషల్ ఆడిట్ ఎక్కడ జరిపావు,ఎప్పుడు జరిపావు అని ఎఫ్ ఏ ను ప్రశ్నించారు. క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు కుటుంబానికి ఒకే జాబ్ కార్డు కాకుండా, భార్య, భర్త, సంతానం కు విడివిడిగా కొన్ని జాబ్ కార్డులను సృష్టించడానికి గల కారణాలు ఏమిటని ఎఫ్ఏను ఏపీడీఓ ప్రశ్నించారు. ఉమ్మడి కుటుంబాలలో పెళ్ళైన వారికి కొందరికి ఇవ్వడం జరిగినట్టు ఎఫ్ఏ తెలిపారు. విచారణ విషయంపై స్థానిక ఏపీఓ గణేష్‌ను వివరాలు కోరగా అర్జీదారు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి వద్ద నుండి వాదనలు విన్నారని, రికార్డులు పరిశీలించి తుది నివేదికను డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్, జిల్లా కలెక్టర్‌కు ఏడిపిఓ ప్రేమ్ కుమార్ తెలిపారని అన్నారని ఏపిఓ గణేష్ తెలిపారు.




## రోడ్డు దాటుతూ ఉండగా వ్యక్తిని ఢీ కొట్టిన గుర్తుతెలియని వాహనం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 1)**
రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటన శనివారం మండల పరిధిలోని కరేడు పంచాయతీ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కరేడు పంచాయతీ కరేడు ర్యాంపు వద్ద శనివారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో జాతీయ రహదారి వద్ద ఒక యువకుడు వయస్సు సుమారు 35 నుండి 45 సంవత్సరాలు మధ్య



ఉండవచ్చు రోడ్డు దాటుతూ ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతుడు అక్కడికక్కడే మరణించాడు. ఉలవపాడు ఎస్ఐ కె. అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## అంజయ్యకు ఆసుపత్రికో పింఛను అందజేత




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)
అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పింఛన్ దారుడు మందా అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని రవితేజ చెస్ట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకన్న ఐటిడిపి నియోజకవర్గ అద్యక్షుడు షేక్ కరిముల్లా చొరవతో సచివాలయ అధికారి బి.అంకమ్మరావు, గ్రామ తెదేపానేత ఐటిడిపి నియోజకవర్గ అద్యక్షుడు షేక్ కరిముల్లా హాస్పిటల్ కు వెళ్లి మందా అంజయ్య కు రూ.4,000వేల రూపాయలు పింఛన్ అందజేశారు. ఏదో ఇచ్చామంటే ఇచ్చాం అన్నట్టు కాకుండా లబ్దిదారుని ఒక బాధ్యతగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం పట్ల పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### మెగా రక్తదాన, ఉచిత నేత్ర శిబిరాలు

**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టెంబర్ 1)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2న జన్మదిన వేడుకలను ఒక రోజు ముందుగా వరదయ్యపాలెం లోని కేబిజి ప్యాలస్ నందు ఆదివారం సెప్టెంబర్ 1న జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు కేబి గురుదేవ్, ప్రోగ్రాం ఆర్గనైజర్‌గా, జనసేన శ్రీను, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, శ్రీధర్, దొడ్డి శేఖర్ తదితర ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు,పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొని,రక్తదానం చేశారు. శ్రీవెంకట సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ హరికుమార్ రెడ్డి, బాలచంద్ర నాయుడు, రఘునాథ్, మంజుల, కల్పన, లియాకత్ అలీ, మారేయ్యా, వెంకటేష్ టీం. నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారుగా 70 మంది పైగా పాల్గొన్నారు.



**ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన**

132 మందిక కంటి పరీక్షలు చేసుకోగా 18 ఆపరేషన్ల కొఅకు వెళ్లగా, 47 మందికి కంటి అద్దాలు కొఅకు నమోదు చేసుకున్నారు. మిగిలిన వారిలో కొందరు మరో సందర్భంలో కంటి ఆపరేషన్లు చేసుకుంటామనగా, పలువురు చిన్నారులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఎంఎన్ఐ హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి బృందం క్యాంపు మేనేజర్ దివాకర్, క్యాంపు అసిస్టెంట్ జోసెఫ్, క్యాంపు చీఫ్ యం ఆప్టమ్ శెన్బగదేవి, బి ఆప్తం మాతేష్, మోహన్, సోనియా, సెంతిల్, కృష్ణన్, క్యాంపు డ్రైవర్స్ సుకుమార్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి తిరుపతి జిల్లా జనసేన ఇంచార్జి కిరణ్ రాయల్, కేబీ గురుదేవ్ పాల్గొన్నారు. అతిథుల చేతుల మీదుగా రక్తదాతలకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు. కిరణ్ రాయల్ కు జనసేన యువ నాయకులను పరిచయం చేసి,పార్టీలో చేరిన వారికి కండువా కప్పి జనసేన లోకి స్వాగతించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొని, రాష్ట్ర అభివృద్ధి కోసం జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్ డి ఏ) కూటమి ఏర్పాట్లలో కీలక భూమిక పోషించి, ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తన లక్ష్యం కోసం తగ్గి, నెగ్గాడని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం జనసేన నాయకులు కృత నిశ్చయంతో, దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి,దాన్ని చెట్టు చేసే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు,ఎన్ డి ఏ కూటమి నేతలు పాల్గొన్నారు. ప్రత్యేక కార్యక్రమంగా కాంబాకం గ్రామానికి చెందిన మణి ముద్దు యూట్యూబ్ వారిచే ప్రత్యేక కోలాటం, జనసేన పాటలు, పవన్ కళ్యాణ్, చిరంజీవి సినిమా పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. కిరణ్ రాయల్, కే బి గురుదేవ్ చేతుల మీదుగా, జనసేన నాయకులు యూ ట్యూబ్ వారి బృందంను ఘనంగా సత్కరించారు. వీరిని అందరూ ప్రోత్సహించాలని తడ శ్రీను జనసేన యువ నాయకులకు పిలుపునిచ్చారు. టాలెంట్‌ను ప్రోత్సహించడంలో జనసేన ముందు వరుసలో ఉంటుందని అన్నారు. రక్త దాతలకు జనసేన నుంచి కృతజ్ఞతలు తెలిపారు.

# టిటిడి కళ్యాణ మండపంలో మెడికల్ క్యాంపు











**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)**
దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో జి.బి.అర్.ఫౌండేషన్ సహకారంతో నడపబడుచున్న రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం నెల్లూరు బస్టాండ్ దగ్గరలోని టిటిడి కళ్యాణ మండపంలో , ఒంగోలు నందు జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో మొత్తం 1325 మంది పేషెంట్‌లకు బి.పి, షుగర్, ఫిట్స్, గుండె జబ్బులు సంబంధించి వైద్య సేవలు పొందారన్నారు. ఓపి, టెక్నికల్, ఫార్మసీ, రిజిస్ట్రేషన్, కౌన్సిలింగ్, సర్వీస్ విభాగాలలో 130 మంది వాలంటీర్స్ గా పనిచేశారు. వారందరికీ విజ్ఞాన కేంద్రం తరపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మెడికల్ క్యాంపు నవంబర్ 3వ తేదీన జరుగుతుందని క్యాంపు కన్వీనర్ మాదాల వెంకట్రావు తెలిపారు. ఈ క్యాంపులో విజయవాడ నగర ప్రముఖ వైద్యులు డా" గోపాలం శ్రీ మన్నారాయణ, డాక్టర్ బి. హరిబాబు , డాక్టర్ జాన్ రీఛార్ట్స్ , డాక్టర్ సందీప్ ప్రకాష్, డాక్టర్ జి. చైతన్య , డాక్టర్ యం. శరత్ , డాక్టర్ రవితేజ , డాక్టర్ ఎస్ దీరజ్ బాబు, డాక్టర్ జై దుర్గ ప్రసాద్ , డాక్టర్ కొల్లా భారతి, డాక్టర్ చాపల వంశీకృష్ణ మొదలగు డాక్టర్లు పాల్గొని వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.రవి, జిల్లా సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్ చిన్న స్వామి, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ సానికొమ్ము కొండారెడ్డి, ఆర్ నారాయణ, జిల్లా పెన్షనర్స్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.శేషయ్య రాంబాబు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాష్, నాగ సురేష్, కొప్పర్తి శ్రీనివాసులు, జయరాజ్, కేతిరెడ్డి జయరాం రెడ్డి, జె.శ్రీదేవి, ఉమామహేశ్వర రావు, బ్రహ్మయ్య, జి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులకు సభ్యత్వాలు నమోదు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 1)**
మానవతా పొదిలి శాఖ అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 13 మంది ప్రింట్ మీడియా విలేకరులకు ఆదవారం సభ్యత్వాలు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మెన్ మువ్వల పార్ధసారధి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, డైరెక్టర్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెంకట్రావు, విలేఖరుల తరపున ముల్లా బడే, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో నేడు వైఎస్సార్ వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)**
దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకుని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 2వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం 9 గంటల 30 నిమిషాలకు మాగుంట లే-అవుట్‌లోని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహానేత వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించే కార్యక్రమం జరుగుతుంది. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించబడుతుందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరు తప్పకుండా పై కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నేడు గూడూరు-విజయవాడ మెమో రైలు రద్దు




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)**
భారీ వర్షాల కారణంగా గూడూరు నుండి విజయవాడకు వెళ్లే 07458 మెమో రైలును సోమవారం రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. అంతేగాక రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైలు పట్టాలపై నీరు చేరడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. పలు రైళ్లను దారి మళ్లించింది. ఉన్నట్టుండి రైళ్లను రద్దు చేయడంతో నెల్లూరు, కావలి రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. వీరికంత రైల్వే అధికారులు భోజన ఏర్పాట్లు చేశారు. ప్రయాణికులను ఏర్పాట్లు ద్వారా వారి ప్రదేశాలకు చేరుస్తామని రైల్వే అధికారులు ప్రయాణికులకు భరోసా ఇస్తున్నారు. దీనికి సంబంధించిన 7815909469 హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేశామని రైల్వే అధికారులు తెలిపారు. ఎవరైనా బంధువులు ఈ నెంబర్‌కు ఫోన్ చేస్తే వారికి సమాచారం సమాచారం తెలుపుతామని రైల్వే అధికారులు తెలిపారు.

## నేడు విద్యాసంస్థలన్నిటికీ సెలవు

## జిల్లా కలెక్టర్ ఆనంద్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు దృష్ట్యా వాతావరణ శాఖ హెచ్చరికతో సోమవారం జిల్లాలోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ స్కూల్లు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ హెచ్చరికతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సెలవు దినాన్ని అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు కచ్చితంగా పాటించాలని, అలా పాటించిన యెడల ఆ కళాశాలపై కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పుల్లలచెరువు గ్రామంలో పడకేసిన పారిశుధ్యం

**సైడ్ కాలవలు లేకపోవడం వలన నీరు నిల్వవుతుందంటున్న గ్రామస్తులు**
**పుల్లలచెరువు ఎస్సీపాలెంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం**
**రోడ్లపైనే మురుగు నీరు**
**సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని పాలెం వాసులలో ఆందోళన**
**పట్టించుకోని పాలకులు, అధికారులు**



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 1)**
మండలంలోని పుల్లలచెరువు గ్రామ పంచాయతీ ఎస్సీ పాలెంలో పారిశుధ్యం పడకేసింది. పాలెంలో ఎటు చూసినా మురుగు నీరు స్తంభించిపోయింది. ప్రధాన రహదారిపై డ్రెయినేజీ ప్రవహిస్తోంది. ఆ నీటిలోనే గ్రామస్తులు రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణలో గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారటంపై యస్ సి పాలెం వాసులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పుల్లలచెరువు ఎస్సీ పాలెంలో పారిశుధ్యం పడకేసింది. పాలెంలో ఎటు చూసినా మురుగు నీరు స్తంభించిపోయింది. ప్రధాన రహదారిపై డ్రెయినేజీ ప్రవహిస్తోంది. ఆ నీటిలోనే గ్రామస్తులు రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణలో గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారటంపై పాలెం వాసులు ఆందోళన చెందుతున్నారు. పాలెంలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవటంతో నీరంతా రోడ్ల మీదకే చేరుతుంది. మురుగు పచ్చగా మారి దోమలు వృద్ధి చెందటంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. పంచాయతీ పాలకులు, అధికారులు ఏ మాత్రం పట్టించుకో వటం లేదని, ఇటీవల కురిసిన వర్షాలకు తమ బాధలు వర్ణనాతీతమని కనీసం బ్లీచింగ్ కూడా చల్లటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ బాధలు ఎవరికీ పట్టడం లేదని పాలెం వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాలెంలో డ్రైనేజీ పనులు చేపట్టి మురుగు నిల్వ లేకుండా చూడాలని పుల్లలచెరువు మాదిగ పాలెం వాసులు కోరుతున్నారు.



### మట్టి రోడ్లతో తప్పని తిప్పలు

పుల్లలచెరువు మాదిగపాలెంలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిమెంట్ రోడ్లు లేక గుంతల మట్టిరోడ్లతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువలు నిర్మించకపోవడంతో రోడ్లపై మురుగు చేరుతుంది. వర్షాకాలంలో మట్టిరోడ్లు బురదమయంగా మారడం రాకపోకలకు పాలెం వాసులు కష్టాలు పడుతున్నారు. సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాలని మాదిగ పాలెం వాసులు పాలకులకు మొరపెట్టుకుంటున్నారు. గత పాలకులు మాదిగ పాలెంను పట్టించుకున్న పాపాన పోలేదని ఎన్నిసార్లు అడిగినా పట్టిపట్టనట్టు వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాతంలో చెత్తాచెదారం నిల్వ చేరుతోంది. కాలనీలో మురుగు నీరు ఇళ్ల ముందు నిల్వ చేరి దోమలు వృద్ధిచెంది ప్రజలు ఆనారోగ్యం పాలవుతున్నారు. రోడ్లకిరు వైపులా, మురుగు కాల్వలు లేకపోవడమే ఇలాంటి పరిస్థితి వస్తుందని వాపోతున్నారు.

## భారీ వర్షాలు రైల్వే స్టేషన్‌లో ఎమ్మెల్యే సోమిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)**
తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మహబూబాబాద్‌లో ఆగిపోయారు. నెల్లూరు నుంచి సికింద్రాబాద్‌కు మచిలీపట్నం ఎక్స్ప్రెస్‌లో ఆదివారం బయలుదేరారు. భారీ వర్షాల వల్ల కేశముద్రం నెక్కొండ మధ్యలో రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో మహబూబాబాద్‌లో మచిలీపట్నం ఎక్స్ప్రెస్ నిలిపివేశారు. దీంతో ఎమ్మెల్యే అక్కడే ఉండి పోవాల్సి వచ్చింది.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల**
**జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీటీఎఫ్ ధర్నా**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)**
సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్, విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటో తేదీన పాత ఫంక్షన్ విధానాన్ని రద్దుచేసి సిపిఎస్ విధానాన్ని తీసుకువచ్చిన చీకటి రోజు అని అందుకోసమే ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని దానివల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టదాయకమని దాని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్యోగులు ఉపాధ్యాయులు పట్ల చిత్తశుద్ధితో ఉంటూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)
ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఒంగోలులో ఘనంగా జరిగాయి. ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడతాయని దామచర్ల జనార్ధన్ అన్నారు. సిద్ధార్థ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో పాల్గొన్న విజేతలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. కరాటే మాస్టర్ నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో ఈ కరాటే పోటీలు జరిగాయి. ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అటువంటి వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దామచర్ల జనార్ధన్ అన్నారు. క్రీడలకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు ఒంగోలు మహాలక్ష్మి కళ్యాణమండపంలో జరిగిన ఇంటర్ స్టేట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు మూల అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి సుమారు 600 మంది కరాటే విద్యార్థులు పాల్గొనడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సిద్ధార్థ కరాటే అకాడమీకి మా వంతు సహకారం ఎప్పుడు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, ప్రతిభ కళాశాలల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, కరాటే స్టేట్ ఎస్ కె డి ఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్ కే ఎం ఎల్ శాస్త్రి. డాక్టర్ గుండవరపు రాఘవ. హర్షిని విద్యాసంస్థల అధినేత జి.రవికుమార్, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మండవ సుబ్బారావు, కుర్రా భాస్కర్ రావు, నల్లూరి జయప్రకాష్ నారాయణ, కరాటే కోచ్‌లు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వాడకట్టు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 4)
గిద్దలూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వాడకట్టు రంగ సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికలలో 866 ఓట్లు పోలవుగా 496ఓట్లు సాధించి 130 ఓట్లు మెజారిటీతో



గెలుపొందారు. నూతనంగా అధ్యక్షులుగా ఎంపికైన వాడకట్టు రంగ సత్యనారాయణ ను పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందించారు. విజయం సాధించిన అనంతరం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## పదవీ విరమణ చేసిన వారికి అశోక్‌రెడ్డి సన్మానం




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టంబర్ 1)
గిద్దలూరు పట్టణంలోని సీతారామ, ఎంబిఆర్ విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపాలలో జరిగిన పలువురి పదవీ విరమణ చేసిన వారిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. పొదలకొండపల్లె గ్రామానికి చెందిన గాజులపల్లె ప్రతాప్ రెడ్డి, పట్టణానికి చెందిన నంద్యాల శ్రీనివాసులు, సూరె సుబ్బరామయ్యల పదవీ విరమణ కార్యక్రమాలలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొని పూలమాల, శాలువాలు వేసి ఘణంగా సన్మానించి వారికీ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కొమరోలు మండల ఎం.ఈ.ఓ లు, ఉపాధ్యాయులు, పలువురు టీడీపీ నాయకులు ప్రముఖులు, పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన నంద్యాల శ్రీనివాసులును సన్మానించిన యాదవ ఉద్యోగుల సంఘం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 1)
గిద్దలూరు పట్టణంలోని ముత్తుముల భాస్కర్ రెడ్డి కల్యాణ మండపంలో కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన నంద్యాల శ్రీనివాసులను యాదవ ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొని పూల మాలలతో, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ శ్రీనివాసులు సార్ విద్యారంగానికి చేసిన సేవలు ప్రశంసనీయమని, ఆదర్శవంతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా రవికాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య, ట్రెజరర్ పోలయ్య, గౌరవ సలహాదారులు జింక వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చక్రపాణి, రాష్ట్ర యాదవ నాయకులు ఓ.వెంకటయ్య, బొంత వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సుకు నిరంతరం పనిచేసే వ్యక్తి పవన్ కళ్యాణ్

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)
ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసే వ్యక్తి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆయన అనంతరం ఉపస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరం నందు వివిధ విభాగాలను ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పండుగ వాతావరణంలో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఒంగోలు పట్టణంతో పాటు బాపట్ల గుంటూరు జిల్లాలో విద్యా రంగంలో రాణించడంతోపాటు సినీ రంగంలో ప్రవేశించి చిత్ర పరిశ్రమ నందు రాణించిన ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు, ప్రజలకు పేదలకు సేవ చేయాలని సంకల్పంతో నాలుగు జనసేన పార్టీని ఆవిర్భవించి ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడుస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ సందర్భంగా జన్మదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రాలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ .రియాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగరాజు రాంబాబు, ప్రముఖ వైద్యులు చవల ప్రకాష్, జనసేన నాయకులు చిట్టెంప్రసాద్, చంపటి రాంబాబు, కార్పొరేటర్ మలగా రమేష్, చిట్టెం సురేష్, చెంగల్ శెట్టి అశోక్, అరిగా శివ, కోట మనోహర్, దండే మనోజ్, టిడిపి నాయకురాలు పెద్ది శెట్టి వరలక్ష్మి, కొక్కిలిగడ్డ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనకు భగవంతుడి ఆశీస్సులున్నాయి

### రాష్టంలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరుస్తుంది
### దేవాదాయ శాఖకు ఆనం వన్నె తెస్తున్నారు
### నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)
గత ఐదేళ్ళుగా నిరాదరణకు గురైన దేవాదాయ శాఖకు చంద్రబాబు నాయుడు పాలనలో మంచి రోజులు వచ్చాయన్నారు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి సంగం మండలం చెర్లోవంగల్లు గ్రామంలోని కామాక్షితాయి సమేత శ్రీ భీమేశ్వర ఆలయంలో నిర్వహించిన కుంభాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెర్లోవంగల్లు చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. మంత్రి ఆనంతో కలిసి కామాక్షితాయి సమేత శ్రీ భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో రాష్టంలో ఆలయాలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటున్నాయన్నారు. అనుభవజ్ఞులైన రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ పూర్వ వైభవం సంతరించు కుంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు. గత అయిదేళ్ళలో దాతల సహకారంతో తప్ప ప్రభుత్వ పరంగా రాష్టంలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికలలో యిచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తూ రాష్టాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని సిఎం చంద్రబాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. కుంభాభిషేకంలో పాల్గొనేందుకు తొలిసారిగా చెర్లోవంగల్లు వచ్చిన తనకు అఖండ స్వాగతం పలికిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘురామయ్య, టిడిపి నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి, కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి, కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డిలతో పాటు స్థానిక టిడిపి నాయకులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు
### ఎస్ఐ మల్లికార్జున



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టెంబర్ 1)
వరదయ్యపాలెం మండలం గ్రామాల్లో, వీధుల్లో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే వారికోసం రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఆన్లైన్ వెబ్సైట్‌ను ముందుకు తీసుకువచ్చింది. ఈ వెబ్సైట్ ద్వారా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహకులకు సులభంగా అనుమతులు పొందవచ్చు.అనుమతులు కోసం అధికారుల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించిందన్నారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించే వారు ఆన్‌లైన్ ద్వారా వారి వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకొని వినాయకచవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్ఐ మల్లికార్జున తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులు పొందడంతో పాటు మీకు అనుమతి పొందగానే ఒక (క్యూసీ) కోడ్ వస్తుందన్నారు. ఆ కోడ్‌ను ప్రతి వినాయక మండపం ముందు తగిలించాల్సి వస్తుందన్నారు. దీని ద్వారా మీ వద్దకు వచ్చే అధికారులకు మీ అనుమతి వివరాలు తెలుసుకుంటారని ఆయన తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ



## బ్రాహ్మణపల్లిలో వీపీఆర్‌కు ఘన స్వాగతం
## వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు వాటర్ ప్లాంట్లు ప్రారంభం
## ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సరక్షిత తాగునీరు అందివ్వడమే నా లక్ష్యం
## నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)

రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ చేయడం తన అభిమతమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు ఆర్ఓ ప్లాంట్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రాక ముందు నుంచే సేవా రంగంలో వున్నట్టు తెలిపారు. ఉదయగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు అందివ్వాలనే లక్ష్యంతో 2017 నుంచి అమృతధార పేరిట తన స్వంత నిధులతో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. అనంతరం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమృతధార కార్యక్రమాన్ని జిల్లా అంతటా విస్తరించినట్లు వివరించారు. స్థానిక అవసరాలను గుర్తించి ఎస్సీ కాలనీలో ఒకటి బ్రాహ్మణపల్లి గ్రామంలో మరొక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాము ఏర్పాటు చేసే వాటర్ ప్లాంట్లలో శుద్ధి చేసిన తాగునీరు ఉచితంగా తీసుకెళ్లవచ్చన్నారు. వాటర్ ప్లాంట్ల నిర్వహణ తమ ఫౌండేషన్ చూసుకుంటుందన్నారు. ఎన్నికల్లో గెలిచాక తొలిసారిగా వచ్చిన తన పట్ల బ్రాహ్మణపల్లి వాసులు చూపించిన ఆదరాభిమానాలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి వాసులు ఎంపీ వేమిరెడ్డిని పూల మాలలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనం టిడిపి నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్‌న 1)

ఉద్యోగుల నుండి నెలవారి ఎలాంటి చందా వసూలు చేయని పాత పెన్షన్ విధానమే తమ లక్ష్యమని, ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా కనిగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ ఉద్యోగస్తులకు చీకటి రోజు అని, అందుకే ఒకటో తేదీని సిపిఎస్ వ్యతిరేక దినంగా పాటిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టనున్న యుపిఎస్ విధానాన్ని కూడా ఉపసంహరించుకోవాలని ఆయన తెలియజేశారు. కనిగిరి ఏపీటీఎఫ్ అధ్యక్షులు ఏ హజరత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు పాత పెన్షన్ కోసం మాత్రమే ఎదురుచూస్తున్నారని తెలిపారు. కనిగిరి జోన్ నాయకులు ఒంగోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగి హక్కు అని, దానిని తీసివేయడం దారుణమైన చర్య అని తెలిపారు. సియస్‌పురం మండల శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్‌ఎంపాడు ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని పలు ఏరియాలను పరిశీలించిన కమిషనర్ కే వెంకటేశ్వరరావు

## భాగ్య నగర్ కాలనీ, రెడ్డి హాస్టల్ ఏరియా వద్ద ఆక్రమణల తొలగింపు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

ఈ ప్రాంతంలో డిస్పోసల్ డ్రైన్ ని ఆక్రమించి చిన్న చిన్న సిమెంటు పైపులతో మూసివేసి తమ ప్లాట్లలోకి వెళ్లే మార్గాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేసుకునేందుకు అనుకూలంగా మార్చుకోవడం వలన, ఈ చిన్న పైపులలో నీరు వెళ్లడం కష్టమై భాగ్యనగర్ కాలనీ రోడ్ల పైకి నీరు రావడం జరిగిందని ఆయన అన్నారు. ఇది గమనించి మునిసిపల్ కమీషనర్ ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బందితో వెళ్లి జెసిబి లను ఉపయోగించి ఆక్రమణలు, సిమెంటు పైపులను తొలిగించి డిస్పోసల్ డ్రైను తిరిగి ఓపెన్ చేయడం జరిగింది. దీని వలన రోడ్ల పైకొచ్చిన నీరంతా ఈ కాలువ ద్వారా వెళ్లడం జరిగింది.

**ఇరిగేషన్ కెనాల్ వద్ద చెత్త తొలగింపు:** చెత్త చెదారంతో నిండిపోయి మురుగు నీరు వెళ్ళేందుకు ఆటంకంగా ఉండడంతో ఎక్స్కవేటర్ 210 (చైన్ మెషీన్)తో చెత్తను తొలిగించి మురుగు నీరు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రవహించేందుకు పనులను చేపట్టడం జరిగింది. దీని వలన మురుగు కాలువల నుంచి వచ్చే నీరు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రవహించుటకు వీలు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పద్మజ , గణపతి, యంహెచ్ఓ మనోహర్ రెడ్డి,శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అందరం ఒక్కతాటిగా ముందుకు సాగుదాం

## స్థానిక నాయకులు వ్యతిరేకించే వాళ్ళను చేర్చుకునే ప్రశ్నేలేదు
## నా మాట నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్ల, నాయకుల, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత నాది
## కష్టకాలంలో టీడీపీకి పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తను కూడా గౌరవంగా చూసుకుంటా
## ఫోర్జరీ కేసులో సంబంధం ఉండే కార్పొరేటర్లను చేర్చుకునే ప్రశ్నేలేదు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, 18వ డివిజన్ కార్పొరేటర్ తోటకూర అశోక్ కుమార్, 34వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఫామిధా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంకా అనేకమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు నేరుగా కొంతమంది, ఫోన్‌ల ద్వారా కొంతమంది అడుగుతున్నారు. స్థానిక నాయకులతో మాట్లాడి వారి చేరికలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కష్టకాలంలో ఎవరైతే తెలుగుదేశంపార్టీకి పనిచేశారో వారి ఆకాంక్షలకు, గౌరవం తగ్గకుండా తీసుకునే బాధ్యత నాదన్నారు. నా మాట నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్ల, నాయకుల, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత నాదన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 26 డివిజన్ల కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్ లు, 12 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ ఏవిధంగా గెలిచామో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్‌లు, 12 ఎంపీటీసీలు, ఒక జెడ్పీటీసీ గెలిచి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కానుకగా అందిస్తామన్నారు.2





# కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు రాజీలేని పోరాటం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 1)

కనిగిరి పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సిఐటియు కనిగిరి పట్టణ కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఏఐటియుసి నాయకులు సిహెచ్ రవి, ఎం వినోద్ , ఎం కిషోర్, దంతులూరి మనోహర్ లు సిఐటియులో చేరటం జరిగింది. సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు వారిని యూనియన్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు రాజీలేని పోరాటం ఎల్లప్పుడూ చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతుందని తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకులు మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులను సాధించుకోవడం జరిగిందని తెలిపారు. సమావేశంలో యూనియన్ నాయకులు ఎస్కే బషీర, లక్ష్మీ ప్రసన్న, నరేంద్ర,పీరావాలి, కుమారి, సీతామహాలక్ష్మి, సిహెచ్ లక్ష్మయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్సీలు, ఎంపీలను ప్రజలు విశ్వరించరు

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)



ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్సీలు, ఎంపిలను ప్రజలు విశ్వసించరని నెల్లూరు జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వయన తన కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మీడియా సమవేసంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలవని వారిని గౌరవించి సామాజిక న్యాయంలో భాగంగా అణచి వేయబడుతున్న వర్గాల వారిని సైతం గుర్తించి రాజ్యసభ, శాసనమండలికి పంపితే పదవులను అనుభవించిన వాళ్ళే జగన్‌ని మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు హామీలను అమలు చేయలేక పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, డైవర్షన్ పాలిట్రిక్స్ చేస్తున్నారన్నారు. అమ్మ ఒడి ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ అని చెప్పి ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. నమ్మక ద్రోహం చేసిన వారికి భవిష్యత్తు ఉండదనే విషయాన్ని పార్టీ మారే వాళ్ళు గుర్తు పెట్టుకోవాలన్నారు. పెద్దలు బల్లి దుర్గా ప్రసాద్‌ను టీడీపీ నిర్లక్ష్యం చేస్తే 2019లో జగన్ టికెట్ ఇచ్చి ఎంపీ గా గెలిపించుకున్నారు. అయన మరణానంతరం బల్లి కళ్యాణ్ చక్రవర్తికి ఎమ్మెల్సీ ఇచ్చారు. అలానే బీదా మస్తాన్‌రావుని గౌరవించి పార్టీలో చేరగానే ఎంపీగా అవకాశం ఇచ్చారన్నారు. అధికారం కోసం నేడు వారు పార్టీ మారాలనుకోవడం దారుణమన్నారు. టీడీపీ నిర్లక్ష్యం చేసిన వారిని జగన్ అక్కున చేర్చుకుని పదవులు ఇస్తే, వాళ్లే ఇప్పుడు జగన్‌ని మోసం చేస్తున్నారన్నారు. ఏ ఉద్దేశ్యంతో వీరు పార్టీలు మారుతున్నారో చెప్పాలన్నారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం నేను జగనతోనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

# బాలయ్య బాబు 50 ఏళ్ళ వేడుకల్లో కోటంరెడ్డి దంపతులు



(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, సెప్టెంబర్ 1)

హైదరాబాదులోని నోవోటల్ హెూటల్లో బాలయ్య బాబు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ సేవా సమితి కన్వీనర్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆయన సతీమణి సంధ్యారెడ్డి, కుమారుడు డాక్టర్ ప్రజయ్ సేనా రెడ్డి హాజరయ్యారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలి

## సెప్టెంబర్ 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా
## 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు ప్రచార ఆందోళన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)**

నిత్యవసర వస్తువుల ధరలు పెంపుకు వ్యతిరేకంగా సమరానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ గారు అన్నారు ఆదివారం సిపిఐ ఒంగోలు నగర్ సమితి స్థానిక మల్లయ్య లింగం భవనంలో సీనియర్ నాయకులుఎస్డి సర్దార్ గారి అధ్యక్షతన సమితి సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎం నారాయణ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత రెండుసార్లు అనేక తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పొరేట్ బహుళ జాత సంస్థలకు కట్టబెట్టడానికి పూనుకుందని, కార్మిక చట్టాలు, రైతు చట్టాలు వివిధ అనేక ప్రజావ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిందని దుయ్యబట్టారు .మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని, ప్రజా పంపిణీ సక్రమంగా అమలు చేస్తానని అనేక అబద్ధపు హామీలు ఇచ్చి నెరవేర్చక పోగా 2014 గద్దెనెక్కినప్పుడు వంట గ్యాస్ సిలిండర్ ధర 400 ఉండగా నేడు 950 కి చేరింది నిత్యవసర వస్తువులు ధరలు దాదాపు 200 శాతం పెరిగాయి అన్నారు .కిలోబియ్యం 70 రూపాయలు ,కందిపప్పు 210, వేరుశనగ నూనె 220 పెరిగాయని పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు పేద వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. బియ్యం, పప్పులు, నూనెలు, కూరగాయలు, ఆకుకూరలు ధరలుకూడా పెరిగాయన్నారు .హెూల్సేల్ వ్యాపారులు అక్రమంగా నిల్వ ఉంచి అక్రమ కొరత సృష్టించి దళారీ వ్యవస్థ దోచుకుంటుందని ఇప్పటికైనా ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రంగా అమలుపరిచి ప్రజలకి కొనుగోలుకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు పెరిగిన నిత్యవసర వస్తువులు ధరల పైన ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని ఆరవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచుకొనేందుకుప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు .ఒంగోలు నగరంలో పారిశుధ్య మెరుగుపరిచి కాలువలు పూడిక తీయాలని శివారు కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని నగర విస్తీర్ణాన్ని సరిపడా పారిశుద్ధ కార్మికులను పెంచాలని కోరారు .గతంలో జరిగిన భూ దందాలు, ఆక్రమణలు వాటి మీద వేసిన సిట్లో నమోదైన సమస్యలను పరిష్కరించాలని కోరారు .తుఫాను కారణంగా శివారు కాలనీలో లోతట్టు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని విజ్ఞప్తి చేశారు .




ఈ సమావేశంలో పార్టీ నిర్మాణం శాఖల పటిష్ఠిత కు కృషి చేయాలని , ప్రజా సంఘాలను నిర్మించాలని, వివిధ డివిజన్లలో స్థానిక సమస్య ల పైన పార్టీ క్యాడ ర్ జాగురతతో ఉండాలని ఈనెల 3 ,4, 5 తేదీలలో విజయవాడలో జరుగు యువజన శిక్షణా తరగతులకు యువకార్యకర్తలు హాజరు కావాలని, పార్టీ శత జయిం త్సో వాలసందర్భంగా ఒంగోలులో అమరవీరుల స్థూపం నిర్మించాలని తీర్మానించారు . ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కారు మూడీ నాగేశ్వరరావు , బోడపాటి సుబ్బారావు , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు గారు యిస్తర్ల నరసింహ, సిహెచ్ వెంకటేశ్వర్లు, బొడ్డపాటి సుబ్బారావు, ఎస్.కె రవూఫ్,క ల్లూరు లక్ష్మీ య్య, బూదూరి హరికృష్ణ ,కైలా అజయ్ ,సున్నం రవిచంద్ర, పివి కృష్ణ రావు, సూదన గుంట శ్రీనివాసరావు, పాటిబండ్ల సిద్దయ్య, సుధాకర్ , సుందరం సయ్యద్ సలార్, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాలకు అనుమతులు

## నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)**

వినాయక ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులను మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి సింగిల్ విండో విధానంతో సులభతరం చేసినట్లు నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర ఎన్ ఓ సి పత్రం తీసుకోవలసి ఉండేది. దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించిందన్నారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలను నిర్వహించదలిచివారు ఈ సింగిల్ విండో విధానంలో 7995095800 అనే వాట్సప్ నెంబర్ ద్వారా లేదా వెబ్సైట్లో వివరాలను పూర్తి చేసి, మీ సేవలో చలాన రుసుం చెల్లించి, అనుమతులు పొందాలని, అనుమతులను, క్యూఆర్ కోడ్ను లామినేషను చేసి, ఉత్సవాలను నిర్వహించే పందిరిలో తనిఖీలకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు అనుమతులు పొందగోరేవారు ముందుగా ఫోన్ నెంబర్ “7995095800” వాట్స్ ఆప్‌కు హాయ్ అని టైప్ చేసిన తరువాత మీ యొక్క ఫోన్ చేసిన వారికి లింక్ వస్తుంది అని, లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓ టి పీ వస్తుంది. ఆ తరువాత అప్లికేషన్ కొరకు గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. అనంతరం మీకు పోలీస్ వారు వెర్ఫ్ చేసిన అనంతరం సింగిల్ విండో పద్ధతి ప్రకారం పర్మిషన్ మంజూరు అవుతుందన్నారు.

# పిల్లలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)**




జిల్లాలో పిల్లలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, దాడులు కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు ప్రతిరోజు కళాశాలు, పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై, ఫోక్సో చట్టాల గురించి, సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా గ్రామీణ, పట్టణ ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు కాబడిన మహిళలుపై జరిగే నేరాలు, పోక్సో కేసులపై జిల్లా ఎస్పీ ప్రత్యేకించి ప్రతిరోజు మానిటరింగ్ చేస్తూ కేసులు యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకుంటూ పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు పలు సూచనలు మరియు సలహాలను తెలియజేశారు. ఫలితంగా కురిచేడు ఫోక్సో కేసులో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. సరైన సాక్ష్యాధారాలతో నిందితుడిపై పలు సెక్షన్ ల క్రింద నేర నిరూపణ కావడంతో నిందితుడుకి జీవిత ఖైదు శిక్ష, రూ.50,000 జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటువంటి నేరానికి పాల్పడే వారికి ఈ శిక్ష గుణపాఠమని, జిల్లాలో చిన్న పిల్లలు మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడే వారు ఎట్టి పరిస్థితుల్లో చట్టం నుండి తప్పించుకునే వీలులేకుండా కోర్ట్ లో పటిష్టమైన ట్రయిల్ మానిటరింగ్ ద్వారా నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా మహిళలు, బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడ్డా.. ఆ సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీస్‌లకు, డయల్ 112/100 ఫోన్ చేసి సమాచారమందిస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# చెట్లు నాటండి.. పర్యావరణం కాపాడండి

### వనమహోత్సవం భాగస్వాములు కండి
### చెట్లు నాటే కార్యక్రమం నిరంతరం సాగాలి
### నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)**

చెట్లు నాటడంతో పటు వాటి సంరక్షణ బాధ్యతలు కూడా తీసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. సంగం మండలం చెర్లోవంగులు, మర్రిపాడు మండలం కృష్ణాపురంక్ర గ్రామాలలో ఆయన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని చెట్లు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చెట్లు నాటే ప్రక్రియ నిరంతరం సాగాలన్నారు. ఇటీవల తానూ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి నప్పుడు తమ మధ్య సంభాషణ అంతా పచ్చదనం పర్యావరణం గురించే సాగిందన్నారు. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ మరయు రెవెన్యూ అధికారులు టిడిపి నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్లతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జూదంపై ఉక్కు పాదం మోపుతున్న ఎస్ఐ వేమన



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 1)**

వచ్చిన వారంలోనే పేకాట పై పోలీస్ యంత్రాంగం జులూం విసిరింది. అసాంఘిక కార్యకలాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్ఐ వి వేమన తెలిపారు. పొదిలి మార్కాపురం అడ్డరోడ్లో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించి, 18 మంది అరెస్ట్ చేసి వీరి వద్ద నుంచి రూ. 57,850 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వేమన తెలిపారు. మండలంలో జూదాలు ఆడితే ఎవరిని ఉపేక్షించేది లేదని మండల ప్రజలకు ఎస్ఐ వేమన హెచ్చరించారు. ఈ పేకాట దాడుల్లో పొదిలి సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణకు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్

### ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 1)**

లక్ష్మీ శ్రీనివాస స్టూడియో, కృష్ణ ఫోటోగ్రఫీ రంగంలో అడుగుపెట్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని 26వ సంవత్సరంలో అడుగు పెడుతున్న తరుణంలో ఓల్డ్ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో లక్ష్మీ శ్రీనివాస స్టూడియో, కృష్ణని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రావూరి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రాయల్, యూనియన్ సభ్యులు జి శ్రీనివాసులు, పి శ్రీనివాసులు, ప్రసాద్, సిహెచ్. శ్రీను, వెంకటేశ్వర శీను, వి శ్రీను, మల్లీ, సిలోన్, శ్రీధర్, బంగారు వెంకటేశ్వర్లు, సిలార్, వెంకటేశ్వర్లు, శివ, రాజు, అజయ్, సూరి, ప్రవీణ్, దేవా, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మూడో రాజు జనసేనాని జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)**

ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం వద్ద జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ జన సైనికులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ... జనసైనికులు సేవకు మారు పేరు పవన్లకళ్యాణ్. ఆయన పేరు మీద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. అన్ని దానాల్లో రక్తదానం గొప్పది. ముఖ్యంగా శీతాకాలంలో రక్తం అవసరం ఎంతో ఉంది. ఈ సమయంలో ఎటువంటి సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. దాదాపు 500 మంది జనసైనికులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం నాయకులు అబ్దుల్ అజీజ్, వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డితో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,రవి రిషి యాదవ్, వీర మహిళలు నందిని, రేణుకా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డితో మరో వైసీపీ కార్పొరేటర్ మర్యాదపూర్వక భేటీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 1)**

నెల్లూరు రూరల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతోంది. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు పలువురికి కోటంరెడ్డి సోదరులు పచ్చ జెండా ఊపడంతో ఆదివారం సాయంత్రం 41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, వైసీపీ డివిజన్ ఇన్‌చార్జి కువాకల్లు బాబ్జి తదితరులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు వారు సంసిద్ధత వ్యక్తం చేశారు. డివిజన్లో మరింత కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వారికి సూచించారు.